క్లుప్తంగా

కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు



మాట్లాడుతున్న రేంజ్‌ఆఫీసర్ రత్నాకర్‌రావు

భీమారం: మండల కేంద్రంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కోతుల సమస్య పరిష్కారం కోసం అటవీశాఖ చర్యలు చేపట్టనున్నట్లు మంచిర్యాల అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ రత్నాకర్‌రావు తెలిపారు. కోతుల సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై శ్వేత అటవీశాఖ అధికారులతో మాట్లాడారు. ఈక్రమంలో బుధవారం గ్రామంలో ప్రజలు స్వచ్ఛందంగా చందాలు వేసుకొని కోతులను పట్టించే విధానాన్ని రేంజ్ ఆఫీసర్ రత్నాకర్ రావు, ఎస్సై శ్వేతలు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కోతుల బెడద నుంచి రక్షణకు వాటి సంతానం పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

'అమిత్‌షా క్షమాపణలు చెప్పాలి'



నిరసన తెలుపుతున్న నాయకులు

చెన్నూర్: అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దేశ ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు తగరం వెంకటి అన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నిరసన తెలిపారు. అంబేద్కర్ సంఘం, కాంగ్రెస్ నాయకులు శ్రీధర్, రాజేశ్, మహ్మద్ బషీరోద్దీన్, కమలాకర్, మధు, సహీర్, అన్వర్, కరీం, సుల్తాన్ పాల్గొన్నారు.

'చెరువు భూమిని కాపాడాలి'



మాట్లాడుతున్న గ్రామస్తులు

దండేపల్లి: మండలంలోని నాగసముద్రం గ్రామ చెరువు భూమిని కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. చెరువు ఆక్రమణ విషయంపై బుధవారం కొంతమంది గ్రామస్తులు విలేకరులతో మాట్లాడారు. సర్వే నంబర్ 15, 16, 17లలో ఉన్న చెరువు భూమి ఫుల్ ట్యాంక్ లెవల్‌లో కొంతమంది మట్టిపోసి ఆక్రమించుకుంటున్నారని, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేస్తే, కేవలం సర్వే నంబర్ 17లోని భూమి మాత్రమే ఫుల్‌ట్యాంక్ లెవల్‌గా చూపించారన్నారు. కానీ మిగిలిన 15,16 సర్వే నంబర్లు కూడా ఫుల్ ట్యాంక్ లెవల్ పరిధిలోకే వస్తాయని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామస్తులు మల్లేశ్, అంజయ్య, సత్తయ్య, రాజమల్లు, శ్రీనివాస్, శేఖర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

'సొంతింటి కల నెరవేర్చే వరకు పోరాటం'



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రామకృష్ణాపూర్: సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేర్చే వరకు సీఐటీయూ ఆందోళనలు కొనసాగిస్తుందని యూనియన్ బ్రాంచి అధ్యక్షుడు ఎస్.వెంకటస్వామి అన్నారు. మందమర్రి ఏరియాలోని ఆర్‌కేపీ సీహెచ్‌పీలో సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ఆందోళనల పోస్టర్ ఆవిష్కరించారు. కోల్‌బెల్ట్ ప్రాంతానికి విచ్చేస్తున్న ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాల నాయకులు సొంతింటి కల, పెర్క్స్‌పై ఇన్‌కం టాక్స్ మాఫీ, మారుపేర్ల సమస్యలను ప్రస్తావిస్తున్నారనే తప్ప సమస్యల పరిష్కారంపై చొరవచూపడం లేదన్నారు. నాయకులు ఐలయ్య, ఆదర్శ్, రమేశ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ సంబరం



మంచిర్యాలఅర్బన్: చిన్నారికి కేక్ తినిపిస్తున్న డీసీసీ అధ్యక్షురాలు సురేఖ



దండేపల్లి: ఏలీము చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



బెల్లంపల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే వినోద్



మంచిర్యాలరూరల్(హాజీపూర్): ముల్కల్ల రాఫా చర్చిలో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న పాస్టర్



మంచిర్యాలఅర్బన్: కేక్ తినిపిస్తున్న దివాకర్‌రావు

జిల్లాలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఫాదర్లు క్రిస్మస్ సందేశాలు ఇచ్చారు. పండుగ పురస్కరించుకుని క్రైస్తవులు కేక్‌లు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనల్లో ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కాసిపేట: నృత్యం చేస్తున్న చిన్నారులు



భీమారం: ఎస్సీకాలనీలో..



లక్సెట్టిపేట: సీఎస్ఐ చర్చిలో హాజరైన క్రైస్తవులు



చెన్నూర్‌రూరల్: కిష్టంపేటలో..



మందమర్రిరూరల్: సందేశమిస్తున్న పాస్టర్



జైపూర్‌లో..



రామకృష్ణాపూర్: ప్రత్యేక గీతం ఆలపిస్తున్న క్రైస్తవులు



మంచిర్యాలఅర్బన్: ప్రార్థన మందిరంలో..



తాండూర్: చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



జన్నారం: క్రిస్మస్ వేడుకలలో మాజీ ఎంపీటీసీ రియాజోద్దీన్



చెన్నూర్: సీఎస్ఐ చర్చిలో కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు



రామకృష్ణాపూర్: క్రిస్మస్ ప్రార్థనలకు హాజరైన క్రైస్తవులు



మంచిర్యాలఅర్బన్: చర్చి ఆవరణలో గీతాలు ఆలపిస్తున్న క్రైస్తవులు

ఘనంగా వాజ్‌పేయి జయంతి



తాండూర్: పూలమాల వేస్తున్న నాయకులు



లక్సెట్టిపేట: దుప్పట్లు పంపిణీ చేస్తున్న రఘునాథ్



మంచిర్యాలటౌన్: అల్పాహారం పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

మంచిర్యాలటౌన్: దేశ మాజీ దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి వేడుకలను జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శివాజీ మైదానంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. వాజ్‌పేయి జీవిత చరిత్రపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించి, రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 7వ అటల్ బిహారీ వాజ్‌పేయి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు రజనీశ్ జైన్, దుర్గం అశోక్, వంగపల్లి వెంకటేశ్వర్‌రావు, తుల ఆంజనేయులు, రాకేశ్ రెన్వా, రెడ్డిమల్ల అశోక్, బోయిని హరికృష్ణ, సత్రం రమేశ్, అమిరిశెట్టి రాజు, పల్లి రాకేశ్, జయ రామారావు, బెల్లంకొండ మురళి, ఆకుల సంతోశ్, మెరెడికొండ శ్రీనివాస్, బియ్యాల సతీశ్‌రావు, బంగి సత్యనారాయణ, చిరంజీవి, పచ్చ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కాగా కాలేజీరోడ్డులో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల అశోక్‌వర్ధన్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు. నాయకులు మున్నా రాజ్ సిసోడియా, తులా మధుసూదన్‌రావు, తిరుపతి రెడ్డి, బుద్దారపు రాజమౌళి, కేశెట్టి నాగేశ్వర్ రావు, విజయ్, యాదగిరి, శ్రీనివాస్, సాయికృష్ణ, అనిల్, బండారు శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

తాండూర్: భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి వేడుకలను బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. దేశ అభివృద్ధికి, ఉన్నతికి వాజ్‌పేయి చేసిన సేవలను కొనియాడారు. బీజేపీ మండల అధ్యక్షుడు దూడపాక భరత్ కుమార్, సీనియర్ నాయకులు శేషగిరి, చిరంజీవి, విజయ్ కుమార్, శ్రీనివాస్, కుమార్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: దేశ మాజీ దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని బీజేపీ ఆఫీస్‌లో, మండలంలోని ఆదిల్‌పేట్‌లో వాజ్‌పేయి చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చెన్నూర్: చెన్నూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. బీజేపీ పట్టణ అధ్యక్షులు జాడి తిరుపతి, కొండపాక చారి, బెల్లంకొండ మల్లారెడ్డి, రాపర్తి వెంకటేశ్వర్, కేవీఎం శ్రీనివాస్, దివాకర్ శర్మ, బత్తుల సమ్మయ్య, గర్రెపల్లి వెంకటనర్సయ్య, కమ్మల శ్రీనివాస్, శివకృష్ణ పాల్గొన్నారు.

భీమారం: మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బుధవారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈమేరకు అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి జిల్లా బీజేపీ నాయకులు మాడెం శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బోర్లకుంట శంకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఆవిడపు సురేశ్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

లక్సెట్టిపేట: మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతిని మండలంలోని బీజేపీ నాయకులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా అధ్యక్షుడు రఘునాథరావు మండలంలోని తలమల గ్రామ ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పార్టీ అభివృద్ధి కోసం ఆయన చేసిన త్యాగం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



మందమర్రిరూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు



చెన్నూర్: బీజేపీ కార్యాలయంలో..



భీమారంలో..

సేవా కార్యక్రమాలతోనే గుర్తింపు



దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ గవర్నర్

దండేపల్లి: సేవా కార్యక్రమాలతోనే సమాజంలో గుర్తింపు ఉంటుందని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న లయన్స్‌క్లబ్ భవన నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. అనంతరం కర్ణపేట నాయికపుగూడ గ్రామంలో గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

జన్నారం: దేశవ్యాప్తంగా ప్రజా సేవ కార్యక్రమాలు, స్వచ్ఛంద సేవలు చేయడంలో లయన్స్‌క్లబ్ ముందువరుసలో ఉంటుందని నడిపెల్లి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం జన్నారం లయన్స్ క్లబ్‌ను సందర్శించి పలు కార్యక్రమాలు చేపట్టారు. పైడిపల్లి గ్రామస్తులకు దుప్పట్లు పంపిణీ చేశారు. శ్రీ కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో మండల స్థాయి షటిల్ టోర్నమెంట్ ప్రారంభించారు. జన్నారం బస్టాండ్‌లో మదర్ ఫీడింగ్ రూమ్ ప్రారంభించారు. లయన్స్ క్లబ్‌లో స్పెషల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ సమావేశం నిర్వహించారు.

మార్కెట్ రోడ్లకు మహర్దశ

- 60 నుంచి 80 ఫీట్ల వెడల్పు చేస్తున్న మున్సిపల్ అధికారులు
- ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగిస్తున్న భవన యజమానులు
- పూర్తయితే ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్



జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్లను ఆక్రమించి కట్టిన భవనాలను తొలగిస్తున్న భవన యజమానులు

మంచిర్యాలటౌన్: మంచిర్యాల జిల్లా కేంద్రంగా ఏర్పడిన నాటి నుంచి పట్టణంలోని మార్కెట్ రోడ్లపై వెళ్లేందుకు వాహనదారులు పడుతున్న ఇబ్బందులకు త్వరలోనే చెక్ పడనుంది. మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ ప్రకారం మార్కెట్‌లోని రోడ్ల వెడల్పు కార్యక్రమాన్ని గత కొన్ని రోజులుగా మున్సిపల్ అధికారులు చేపడుతున్నారు. రోడ్లను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను ఆయా భూయజమానులు తొలగిస్తుండగా, అవి పూర్తి కాగానే రోడ్డు వెడల్పు పనులు చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రోడ్ల వెడల్పుతో కొన్ని భవనాలు కూల్చివేస్తుండగా, ఎన్నో ఏళ్లుగా వ్యాపారం చేసుకుంటున్న వారు ఉపాధి కోల్పోవాల్సి వస్తోంది. దీనిపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నా రోడ్లను వెడల్పు చేయాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు ఆదేశాలతో అధికారులు పనులు చేపడుతున్నారు. వచ్చే 50ఏళ్లను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం ఉన్న మాస్టర్‌ప్లాన్ ప్రకారమే రోడ్లను 60 నుంచి 80 ఫీట్ల వెడల్పు చేస్తుండడంతో, ట్రాఫిక్ సమస్యకు దాదాపుగా చెక్‌పడనుంది.

ఆక్రమణల తొలగింపుతో..

మంచిర్యాల మార్కెట్ రోడ్డులో మున్సిపల్‌కు సంబంధించి 60 నుంచి 80 ఫీట్ల రోడ్డు ఉండగా, ఆ రోడ్డును ఆక్రమించి భవనాలు నిర్మించారు. వాటిని పలు వ్యాపారాలకు గాను అద్దెకు ఇచ్చారు. మున్సిపల్ అధికారులు మార్కెట్ రోడ్డులో అర్చన టెక్స్ చౌరస్తా నుంచి పోలీస్‌స్టేషన్ వరకు, గంగారెడ్డి రోడ్డులో ముకరం చౌరస్తా నుంచి వెంకటేశ్వర్ థియేటర్, అర్చనటెక్స్ నుంచి వాటర్ ట్యాంక్, మున్సిపల్ ఆఫీస్ వరకు, జగదాంబ కాంప్లెక్స్ నుంచి మెయిన్‌రోడ్డు వరకు 60 ఫీట్లుగా, ముకరం చౌరస్తా నుంచి రైల్వేస్టేషన్, ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు 80 ఫీట్లు, రైల్వేస్టేషన్ నుంచి బెల్లంపల్లి చౌరస్తా వరకు 100 ఫీట్ల వెడల్పు చేస్తున్నారు. కొన్ని భవనాలు కొంత భాగం వరకు మున్సిపల్ రోడ్లను ఆక్రమించి నిర్మాణాలను చేపట్టగా, వారే స్వచ్ఛందంగా తొలగిస్తున్నారు. పండుగల సమయాల్లో మార్కెట్‌లో నడిచేందుకు స్థలం లేక, వాహనదారులు సైతం వాహనాలను నడపలేని పరిస్థితి నెలకొనగా, రోడ్ల వెడల్పుతో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగనున్నాయి.

చిరుజల్లులతో అన్నదాత ఆందోళన



లింగంపల్లిలో వరిధాన్యంపై కవర్లు కప్పుతున్న రైతులు



భీమారంలో..

చెన్నూర్‌రూరల్/భీమారం: బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడటంతో చెన్నూర్ మండలంలోని లింగంపల్లి, కిష్టంపేట, నాగాపూర్, ఆస్నాద, కాచన్‌పల్లి తదితర గ్రామాలతో పాటు భీమారం మండలంలో బుధవారం ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు కురిశాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన ధాన్యం తడిసి పోకుండా రైతులు కవర్లు కప్పారు. భారీ వర్షం కురిస్తే ధాన్యం మొత్తం తడిసి పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ధర్మజాగరణ ఆధ్వర్యంలో పాదయాత్ర



పాదయాత్రగా వెళ్తున్న ధర్మజాగరణ సభ్యులు

మంచిర్యాలఅర్బన్: హిందూ దేవాలయాలపై దాడులను అరికట్టాలని, గోవు హత్యలు నివారణ, గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని తదితర డిమాండ్లతో బుధవారం మంచిర్యాల ధర్మజాగరణ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. స్థానిక హమాలీవాడ భక్త ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి సుందిళ్ల లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం వరకు 29 కిలోమీటర్ల వరకు పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో ధర్మ జాగరణ సభ్యులు పాల్గొన్నారు.